RNI: TELTEL12349

# మన సాక్షి గొంతుక

తెలుగు దినపత్రిక

ఎడిటర్: గుండ రాజు

చీఫ్ ఎడిటర్: చింతల మధుకృష్ణ

MSG మన సాక్షి గొంతుక

తెలంగాణ ఆంధ్ర ప్రదేశ్ సంపుటి :1 సంచిక : 128 పేజీలు : 6 శనివారం 19 అక్టోబర్ 2024

Digital Edition

## బీఆర్ఎస్ హయాంలో అక్రమ నిర్మాణాలు



మన సాక్షి గొంతుక డెస్క్ కేటీఆర్ అతి తెలివి ప్రదర్శిస్తున్నాడంటూ శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి మండిపడ్డారు. శుక్రవారం ఆయన మీడియా సమావేశంలో మాట్లాడుతూ, 50 అంతస్తుల భవనాలకు ఎవరు అనుమతి ఇచ్చారు? అని ప్రశ్నించారు. అక్రమ నిర్మాణాలన్నీ బీఆర్ఎస్ హయాంలోనే జరిగాయని.. ఎవరేం పాపాలు చేశారో వారి ఆత్మలకు తెలుసు. ఒకసారి పరిశీలన చేసుకోవాలంటూ గుత్తా వ్యాఖ్యానించారు. మూసీ ప్రక్షాళనకు వాజ్పేయ్ హయాంలోనే బీజం పడింది. కేసీఆర్ కూడా మూసీ రివర్ ఫ్రంట్ బోర్డు ఏర్పాటు చేశారు. సుందరీకరణ పేరుతో రేవంత్ దోచుకుంటున్నారనడం తగదు. నల్లగొండ జిల్లా ప్రజలు బాగుపడాలంటే మూసీ ప్రక్షాళన జరగాలి. మూసీ ప్రక్షాళనపై ప్రతిపక్షాల రాద్ధాంతం సరికాదు" అని గుత్తా హితవు పలికారు. అత్యుత్సాహం ప్రదర్శించొద్దు. అలా ప్రదర్శిస్తే మొన్నటి ఎన్నికల్లో ఏమైంది? మీ స్వార్థం కోసం 50 అంతస్తుల భవనాలకు అనుమతి ఇచ్చి ఇబ్బందులకు గురిచేశారు. మీరు చేస్తే సుందరీకరణ అవతలోడు చేస్తే దోచుకోవడమా? రూ.16500 కోట్లతో మూసీ సుందరీకరణ కు ప్రతిపాదనలు చేసింది బీఆర్ఎ ఎస్ కాదా? దేశభద్రత కు ఉపయోగపడే రాడార్ ఏర్పాటు విషయంలో కూడా విమర్శలేనా?. రాడార్ విషయంలో జీవోలు ఇచ్చింది బీఆర్ఎస్ కాదా?" అంటే గుత్తా సుఖేందర్రెడ్డి ప్రశ్నలు గుప్పించారు.

## 700 కేజీల కుళ్లిన చికెన్...

మన సాక్షి గొంతుక డెస్క్ తెలంగాణ ఆహారభద్రత టాస్క్ ఫోర్స్ అధికారులు బేగంపేట, ప్రకాశ్నగర్లో తనిఖీలు నిర్వహించారు. అక్కడ ఉన్న చికెన్ షాపుల్లో కుళ్లిన స్థితిలో ఉన్న 700 కేజీల చికెన్ ను గుర్తించారు. దానిని స్వాధీనం చేసుకుని, యజమానులకు నోటీసులిచ్చారు. ఈ చికెన్ ను మద్యం దుకాణాలకు సరఫరా చేస్తున్నట్లు గుర్తించారు. చట్నీస్ నాణ్యత నిల్.. కొండాపూర్ లోని శరత్ సిటీ మాల్ లో ఆహారభద్రత టాస్క్ ఫోర్స్ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. మాల్ లో ఉన్న చట్నీస్ లో తనిఖీలు చేయగా ఆహార తయారీకి వాడే పదార్థాలను బొద్దింకలు తిరిగే ప్లేస్ లో ఉంచారని, గోధుమపిండి, రవ్వ వంటి పదార్థాల్లో బ్లాక్ ఫంగస్ వచ్చిందని గుర్తించినట్లు తెలంగాణ ఫుడ్ సేఫ్టీ విభాగం వెల్లడించింది. ఉల్లిపాయలు, క్యాబేజీలు కూడా మనుషులు తినేలా లేవని పేర్కొంది. పాత్రలను శుభ్ర చేసే ప్రదేశం చెడువాసనతో ఉందని తెలిపింది. కూరగాయలను కట్ చేయడానికి ఐరన్ చాకుల్ని వాడుతున్నారని పేర్కొంది.



## మూసీ సుందరీకరణ కు మేం వ్యతిరేకం కాదు..

మన సాక్షి గొంతుక డెస్క్ నగరంలో మూసీ సుందరీకరణ అంశంపైకేంద్రమంత్రి కిషన్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. రాష్ట్రంలో పేదల ఇల్లు కూల్చకుండా మూసీ సుందరీకరణ చేయాలని ప్రభుత్వానికి సూచించారు. అలాగే, మూసీ నదిలో డ్రైనేజీలు కలవకుండాచూడాలన్నారు. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి తాజాగా మీడియాతో మాట్లాడుతూ..'మూసీ సుందరీకరణ చేసినా పునర్జీవం చేసినా మేం వ్యతిరేకం కాదు. మూసీకి రెండు వైపులా రిటైనింగ్ వాల్ కట్టండి. డ్రైనేజీ మూసీలో కలవకుండా చూడండి. పేదల ఇల్లు కూల్చకుండా మూసీ సుందరీకరణ చేయవచ్చు. ఆ తర్వాత మూసీ పునర్జీవం చేయండి. రాష్ట్రంలో గ్రూప్-1 అభ్యర్థుల న్యాయ బద్ధమైన సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నా. తెలంగాణ సమాజానికి బీఆర్ఎస్ వ్యతిరేకం. కేసీఆర్ కుటుంబంపై తెలంగాణలో ఇంకా వ్యతిరేకత ఉంది. లోక్సభ ఎన్నికల్లో బీఆర్ఎస్కు సీట్లే ఇవ్వలేదు అంటూ కామెంట్స్ చేశారు.



## గూగుల్ కంపెనీ చీఫ్ టెక్నాలజిస్ట్ నియమకం



మన సాక్షి గొంతుక డెస్క్ గూగుల్ కంపెనీకి చీఫ్ టెక్నాలజిస్టా 'ప్రభాకర్ రాఘవన్' నియమితులైనట్లు సీఈఓ సుందర్ పిచాయ్ ప్రకటించారు. గత 12 సంవత్సరాలుగా కంపెనీకి సేవలందిస్తున్న రాఘవన్.. గూగుల్ సెర్చ్, అసిస్టెంట్, జియో, యాడ్స్, కామర్స్ వంటి వాటికి సీనియర్ వైస్ ప్రెసిడెంట్గా బాధ్యతలు నిర్వహించారు. భారతదేశంలో పుట్టి పెరిగిన ప్రభాకర్ రాఘవన్ 1981లో ఇండియన్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ మద్రాస్ నుంచి ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్లో బ్యాచిలర్ డిగ్రీని పొందారు. ఆ తర్వాత 1982లో శాంటా బార్బరాలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయం నుంచి ఎలక్ట్రికల్ అండ్ కంప్యూటర్ ఇంజనీరింగ్లో మాస్టర్ ఆఫ్ సైన్స్ పట్టా పొందారు. 1986లో బర్కిలీలోని కాలిఫోర్నియా విశ్వవిద్యాలయంలో కంప్యూటర్ సైన్స్లో డాక్టరేట్ పూర్తి చేశారు. 2012లో ప్రభాకర్ రాఘవన్ గూగుల్లో చేరారు. అంతకంటే ముందు ఈయన యాహూలో పనిచేశారు. యాహూ నుంచి గూగుల్లో చేరిన తరువాత సెర్చ్ అండ్ యాడ్ ర్యాంకింగ్తో పాటు యాడ్ మార్కెట్స్ డిజైన్లో పనిచేశారు. ఆ తరువాత గూగుల్ యాప్స్, గూగుల్ క్లౌడ్లలోనూ పనిచేసారు. ఈ సమయంలోనే ఈయన స్మార్ట్ రిప్లై అండ్ స్మార్ట్ కంపోజ్ వంటి ఏఐ ఫీచర్స్ ప్రారంభిచడంలో కీలకపాత్ర పోషించారు.

## పెట్టుబడులు రాకుండా జగన్ కుట్ర

మన సాక్షి గొంతుక డెస్క్ జగన్ కుట్రలన్నీ సమర్థంగా తిప్పికొడుతున్నామని హోంమంత్రి అనిత తెలిపారు. మంగళగిరిలోని తెదేపా కేంద్ర కార్యాలయం ఎన్టీఆర్ భవన్లో నిర్వహించిన పార్టీ సమావేశంలో ఆమె మాట్లాడారు. రోజుకో అబద్ధం చెప్పి పెట్టుబడులు రాకుండా చూడాలన్నది జగన్ కుట్ర అని విమర్శించారు. ఆ అసత్య ప్రచారాలను ప్రజలు నమ్మే పరిస్థితుల్లో లేరని చెప్పారు. కార్యక్రమంలో మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యే ఎమ్మెల్సీలు పాల్గొన్నారు. క్రమశిక్షణకు సీఎం చంద్రబాబు అత్యంత ప్రాధాన్యత ఇస్తారని మంత్రి మండిపల్లి రామ్ప్రసాద్ అన్నారు. ఎవరు తప్పు చేసినా ఆయన సహించరన్నారు. ప్రజలకు సుపరిపాలనే లక్ష్యంగా పార్టీ సమావేశం జరుగుతోందని చెప్పారు.



## రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధమా..



మన సాక్షి గొంతుక డెస్క్ రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధమని మాజీ మంత్రి హరీష్ రావు అన్నారు. శుక్రవారం మాజీ మంత్రి మీడియాతో మాట్లాడుతూ.. "రేవంత్ రెడ్డి సవాలుకు సిద్ధం. రేపు రమ్మంటావా.. ఎల్లుండి రమ్మంటావా. సెక్యూరిటీ లేకుండా వస్తా అన్నావ్. పోదాం పదా. డేట్, టైం మీరే చెప్పండి, కారు డ్రైవింగ్ చేసుకుంటూ ఇద్దరమే పోదాం. లేదంటే రేపు ఉదయం 9 గంటలకు నేను సిద్ధం. ముందు మూసీ నిర్వాసితుల వద్దకు, ఆ తర్వాత ఆర్అండ్ఆర్ కాలని, మల్లన్న సాగర్, రంగనాయక సాగర్ కట్ట మీదకు పోదాం అక్కడే కూర్చొని మాట్లాడుదాం" అంటూ మాజీ మంత్రి సవాల్ విసిరారు.సీఎం రేవంత్ సిగ్గు లేకుండా మాట్లాడుతున్నారని మండిపడ్డారు. 2013 చట్టానికి మించిన ప్రయోజనాలు మల్లన్న సాగర్ ప్రజలకు ఇచ్చింది బీఆర్ఎస్ పార్టీ అది చెప్పుకొచ్చారు. పేదల ఇళ్ళను కూల్చటాన్ని మాత్రమే ?? బీఆర్ఎస్ వ్యతిరేకిస్తోందని స్పష్టం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి కనీస అవగాహన లేకుండా మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. నిన్నటి సీఎం మాటలతో అబద్ధం కూడా ఆశ్చర్యపోయిందన్నారు. ప్రజల దృష్టిని మరల్చడం కోసమే సీఎం రేవంత్ మూసీ అంశాన్ని తీసుకొచ్చారన్నారు. ఎన్నికల హామీలు నెరవేర్చటంలో కాంగ్రెస్ చతికిలపడిందని విమర్శించారు. నదీ జలాల శుద్ధితో మూసీ నది పునర్జీవ ప్రక్రియ మొదలు పెట్టాలన్నారు. మొదట మూసీ నదిలో వ్యర్థాలు వచ్చి చేరకుండా అడ్డుకోవాలని సూచించారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి స్థాయిని దిగజార్చారని మండిపడ్డారు. మూసీలో గోదావరి నీళ్ళను కలపటానికి డీపీఆర్ కూడా సిద్ధమైందని తెలిపారు. గుజరాత్లో కాంగ్రెస్కు ఒక్క సీటు కూడా రాలేదన్నారు.

## అదానీ గ్రూప్ భారీ విరాళం



మన సాక్షి గొంతుక డెస్క్ యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ ఫౌండేషన్ రూ.100 కోట్ల విరాళం - సీఎం రేవంత్రెడ్డికి విరాళం చెక్కును అందజేసిన గౌతమ్ అదానీ.తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగాఏర్పాటు చేసిన యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీకి అదానీ గ్రూప్ భారీ విరాళం ప్రకటించింది. అదానీ గ్రూప్ ఛైర్మన్ గౌతమ్ అదానీ శుక్రవారం హైదరాబాద్లో సీఎం రేవంత్రెడ్డిని కలిసి రూ.100 కోట్ల చెక్కు అందజేశారు. సీఎస్ శాంతి కుమారి, దానకిశ్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# ఇంటర్ విద్యార్థి భౌతికాయానికి పూలమాల వేసి శ్రద్ధాంజలి

## ఘటించిన ఏ.కె ఫౌండేషన్ చైర్మన్ కట్టెబోయిన అనిల్ కుమార్



మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం

నల్గొండ జిల్లా,నాగార్జునసాగర్ నియోజకవర్గం,త్రిపురారం మండలం, అల్వాలపాడు గ్రామానికి చెందిన ఇంటర్ విద్యార్థి చిర్ర శ్రవణ్ కుమార్ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదం లో మరణించినారు అట్టి విషయం తెలుసుకొని వారి నివాసానికి వెళ్ళి పూలమాల వేసి శ్రద్ధాంజలి ఘటించి వారి తల్లిదండ్రులకి మనో ధైర్యాన్ని కల్పించి ప్రగాఢ సానూభూతి తెలియజేసిన ఏ కె ఫౌండేషన్ చైర్మన్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కట్టెబోయిన అనిల్ కుమార్ వారితోపాటు అల్వాలపాడు గ్రామ తాజా మాజీ సర్పంచ్ చెవుల రామయ్య యాదవ్, ఎంపీటీసీ కాంటెస్టెడ్ అభ్యర్థి హాతిరం నాయక్, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి రాంబాబు యాదవ్, యాదవ సంఘం నాయకులు రావుల కోటి యాదవ్, గుడిపాటి పెద్ద వెంకన్న యాదవ్, గంగుల అంజి యాదవ్, గుడిపాటి రాజు యాదవ్,సందీప్ యాదవ్, హేమంత్ యాదవ్ గ్రామ యువత మరియు గ్రామ పెద్దలు ఉన్నారు.

# కాంగ్రెస్ తోనే పల్లెల అభివృద్ధి

## కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి సన్మానం



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేట మండలంలోని బీటీ రోడ్డు బండ నాగరంనుండి కట్కూర్ వరకు మంజూరీ చేయించినందుకు గానుహైదరాబాద్ బంజారా హిల్స్ లోని కొమ్మూరి ప్రతాప్ రెడ్డి నివాసం లో మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించారు అనంతరం వారు మాట్లాడుతూ పది సంవత్సరాల్లో సాధ్యం కానీ ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు కాంగ్రెస్ వచ్చిన కొద్ది కాలంలోనే అభివృద్ధి చేసి చూపిస్తుందని అన్నారు, ఈ కార్యక్రమంలో,చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ నల్ల నాగుల శ్వేత వెంకన్న, బచన్నపెట మండల కాంగ్రెస్స్ పార్టీ అధ్యక్షులు నూకల బల్ రెడ్డి, రిటైర్డ్ టీచర్ కోల్ల నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు చల్ల సురేందర్ రెడ్డి,ఇజ్జగిరి రాములు, గ్రామ కమిటీ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఇప్ప శ్రీధర్ రెడ్డి, పార్టీ సీనియర్ నాయకులు చల్ల రమేష్ రెడ్డి,జంగిలి స్వామి, ఇజ్జాగిరి నరేష్ ,ఆరేళ్ల బాస్కర్,ఇజ్జగిరీ పరుశరాములు,ఎల్ల చంద్రారెడ్డి బత్తిని సాయిబాబా, మానేపల్లీ బాపురాజు,మానేపల్లి మల్లయ, కాంగ్రెస్ పార్టీ యూత్ దామెర సురేష్ , తదితరులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# చికిత్స పొందుతున్న బాధ్యున్ని పరామర్శించిన

# మండల పార్టీ కాంగ్రెస్ నాయకులు


మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతినిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం



నల్గొండ జిల్లా,నాగార్జున సాగర్ నియోజకవర్గం, గుర్రంపూడ్ మండలం,నల్లగొండ హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాధితుడిని పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు గాలి కొండల్ గౌడ్ నల్గొండ లో యాదమ్మా హాస్పిటల్ లో అనారోగ్య కారణాల వలన చికిత్స పొందుతున్న గుర్రంపోడ్ మండల కేంద్రానికి చెందిన మళ్ళొజు రవీంద్రచారి ని పరామర్శించిన కాంగ్రెస్ మండల నాయకులు,గాలి కొండల్ గౌడ్ అనంతరం హాస్పిటల్ వారి కుటుంబానికి ధైర్యం చెప్పి అన్ని విధాలుగా అండగా ఉంటామని తెలిపి వారికీ ఆర్థిక సహాయం అందించారు.

# బిఆర్ఎస్ నాయకుల మాటలు విడ్డూరం

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి



మన సాక్షి గొంతుక బచ్చన్నపేట మండలం. జనగామ జిల్లా బచ్చన్నపేటఅభివృద్ధి ప్రదాత,జనగామ డిసిసి అధ్యక్షులు నియోజకవర్గ ఇన్చార్జ్, కొమ్మూరి ప్రతాపరెడ్డి చొరవతో బండ నాగరం టు కట్కూర్ ,కేసిరెడ్డిపల్లి టు గోపరాజు పల్లి బీటీ రోడ్లో మంజూరు చేయించిన ఘనత కొమ్మూరి ప్రతాప్ రెడ్డి ది అని బచ్చన్నపేట మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి ,అన్నారు. అనంతరం మాట్లాడుతూ, ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం జనగామ ఇంచార్జ్ కొమ్మూరి ప్రతాపరెడ్డి పంచాయతీ శాఖ మంత్రి సీతక్క తో మాట్లాడి మంజూరు చేపిస్తే బిఆర్ఎస్ పార్టీ నాయకులు మా ఎమ్మెల్యే నిధులు తెచ్చిండు మా ఎమ్మెల్యే మంజూరు చేయించుండు అని మాట్లాడుతున్న మాటలు విడ్డూరంగా ఉన్నాయని అన్నారు. జనగామ ప్రాంతం అభివృద్ధి చెందాలి అంటే అది కాంగ్రెస్ ప్రభుత్వం, కొమ్మూరి ప్రతాప్ రెడ్డి తోనే సాధ్యమని అన్నారు.బిఆర్ఎస్ నాయకులు మేమే చేశాము అంటున్నారు తప్ప వారు చేసిన అభివృద్ధి ఎక్కడ లేదు అని అన్నారు. స్థానికేతురుడు అయిన పల్లా రాజేశ్వర్రెడ్డి కి జనగామ నియోజకవర్గం నీ అభివృద్ధి చేయాలని పట్టింపు లేదు అని అన్నారు. మునిగిపోతున్న బిఆర్ఎస్ పార్టీని కాపాడుకోవాలని తపన తప్ప అభివృద్ధి చేయాలన్న ఉద్దేశం ఎమ్మెల్యేకు లేదని అన్నారు. త్వరలోనే అన్ని సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తామని అన్నారు.

# కొనసాగుతున్న భూ సర్వే ను

## పరిశీలించిన జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్

మన సాక్షి గొంతుక న్యూస్ ప్రతి నిధి నక్కల లింగారెడ్డి నాగార్జున సాగర్ నియోజకవర్గం




నాగార్జున సాగర్ నియోజకవర్గం తిరుమలగిరి సాగర్ న్యూస్: మండలంలోని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం భూ సమస్యలపై పైలెట్ ప్రాజెక్ట్ ఎంపిక చేసిన భాగంగా నేతాపురం గ్రామ శివారులో గట్టుమీద తండా, ఎల్లాపురం గ్రామ శివారులో సుంకిశాల తండా లో కొనసాగుతున్న భూ సర్వేను నల్లగొండ జిల్లా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ రెండు గ్రామాలు గతంలో నాగార్జునసాగర్ డ్యాం నిర్మాణం లో భాగంగా ముంపు గ్రామాలను అన్నారు. ఈ గ్రామాలలో రైతులకు1975లో ఢీ ఫారమ్స్ ఇచ్చారని కూడా అన్నారు. వాటి ద్వారా రైతులు కాస్తు కబ్జాలో ఉన్న ప్రకారంగా ఎంజాయ్మెంట్ సర్వే చేయాలని సర్వేయర్ లకు సూచించారు. అదేవిధంగా గట్టుమీద తండా గిరిజన రైతులకు 223 ఎకరాలు, సుంకిశాల తండా రైతులకు 190ఎకరాలు డి ఫామ్ పట్టాలు ఇచ్చారనిన్నారు. పైలెట్ ప్రాజెక్టులో భాగంగా అన్ని గ్రామ శివారులో పెండింగ్ లో ఉన్న సర్వే నెంబర్లు కూడా త్వరలోనే సర్వే చేయాలన్నారు. ఫారెస్ట్ భూములకు వాటి హద్దులు ప్రకారంగా జాయింట్ అటవీ, రెవెన్యూ సర్వే కూడా చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ సుబ్రహ్మణ్యం ల్యాండ్ రికార్డ్ ఈ డి శ్రీనివాస్,డిఐ రమణయ్య,రమాకాంత్ రెడ్డి, శ్రీను, ఆర్ఐ సందీప్, కృష్ణయ్య, సర్వేయర్ విజయ్, లక్ష్మణ్, ఖదీర్,స్వప్న,వెంకటేశ్వర్లు,కాంగ్రెస్ యువ నాయకులు మేరావత్ మునినాయక్, బద్రి నాయక్, రామకృష్ణ నాయక్, శంకర్ నాయక్, సేవా నాయక్, జబ్బార్ నాయక్,తదితరులు పాల్గొన్నారు.

# మెదక్ జిల్లాను అభివృద్ధి పరిచేందుకు

# ప్రణాళికను సిద్ధం చేశా

మాన సాక్షి గొంతుక మెదక్ ప్రతినిధి మెదక్ నియోజకవర్గంలో వడ్ల కొనుగోలు కేంద్రాల ప్రారంభోత్సవానికి విచ్చేసిన ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ హావేళిఘణపురం మండలం కూచన్ పల్లి గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు శేరి మహేందర్ రెడ్డి స్వగృహంలో ఏర్పాటు చేసిన విందు లో పాల్గోన్న నియోజక వర్గ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ విలేకరులతో మాట్లాడారు. ఈ సమావేశంలో ప్రాథమిక సహకార సంఘం సోసైటీ చైర్మెన్ చిలుముల హన్మంత రెడ్డి, బొజ్జ పవన్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు హపీజ్ మోల్సాబ్, లక్కరు శ్రీనివాస్, శేరి మహేందర్ రెడ్డి, పరుశురాం గౌడ్, బాల కిషన్, మొండి పద్మారావు, శ్రీనివాస్, కిరణ్ గౌడ్, సిరిమల్లె శ్రీను, శ్రీకాంత్, అక్బర్, నాగిరెడ్డి, బూర్గుపల్లి శ్రీనివాస్, రాములు, దమ్ము యాదగిరి, లింగాల సంతోష్, మాజీ సర్పంచ్ దేవ గౌడ్, నర్సింహ్మా రెడ్డి, మాజీ ఎంపిటీసి ప్రవీణ్ లతో పాటు తదితరులు ఉన్నారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా నెరవేర్చుతానని.... ఉమ్మడి మెదక్ జిల్లాలోనే... అభివృద్ధిలో మెదక్ జిల్లా ను అగ్రబాగాన ఉండేలా ప్రణాళికను సిద్ధం చేసాను మెదక్ ఎమ్మెల్యే డా. మైనంపల్లి రోహిత్ స్పష్టం చేశారు. మెదక్ నియోజక వర్గంలోని మెదక్ ఖిల్లా, చర్చి, పోచారం అభయారణ్యం, ఏడుపాయల ను ప్రత్యేక నిధులతో ప్రత్యేకత చాటుకునేలా అభివృద్ధి చేస్తానని ఆయన స్పష్టం చేశారు.ప్రపంచఖ్యాతి గాంఛిన మెదక్ కెథిడ్రల్ చర్చి దేశానికే తలమానికం అని... నియోజక వర్గానికి హైలెట్ గా నిలిచిందని... కరువున్న సీమలో కరుణామయుడు గా చర్చి అభివృద్ధి కోసం విశేషంగా కృషి చేస్తానని చర్చి విషయం ప్రస్థావించిన విలేకరులతో ఆయన మాట్లాడారు. దాదాపు యాభై నుంచి వంద ఫీట్ల ఎత్తున్న ఏసు విగ్రహాని ఏర్పాటు చేయాలని సంకల్పించినట్లు ఆయన తెలిపారు. మెదక్ పట్టణంలో మిగతా విగ్రహాల కన్న అంబేద్కర్ విగ్రహం చిన్నగా ఉందని... అలా కాకుండా జిల్లాలోనే అతిపెద్ద అంబేద్కర్ విగ్రహాని ఏర్పాటు చేయబోతున్నట్లు ఆయన తెలిపారు. పేరుకే మెదక్ కాని పదేండ్లలో స్పష్టమైన అభివృద్ధి చేయలేదని ఆయన విమర్శించారు.



మెదక్ %-% చేగుంట రహదారి పై ఉన్న కొంటూర్ చెరువు ఆహ్లాదకరంగా ఉండేలా అభివృద్ధి చేస్తానని ఆయన తెలిపారు. హైద్రాబాద్ ప్రధాన రహదారి కాబట్టి ట్యాంక్ బండ్ లాగా ఏర్పాటు చేసి మహానీయుల విగ్రహాలతో పాటు మెదక్ ప్రజలకు పెన్నిదిగా నిలిచిన కేవల్ కిషన్ విగ్రహంతో పాటు ప్రజల అభ్యర్థన మేరకు ఆయా విగ్రహాలను ఏర్పాటు చేద్దామని ఆయన హామినిచ్చారు. పోచారం అభయారణ్యంతో పాటు పోచారం డ్యాం ను అభివృద్ధిని త్వరితగతిన పూర్తి చేస్తామని తెలిపారు. మెదక్ ఖిల్లా అభివృద్ధికి కూడా నిధులు తెస్తానని తెలిపారు. ఏడుపాయల దేవస్థానం అభివృద్ధిని కనివినీ ఎరుగని రీతిలో ఈ ఐదేండ్ల పాలనలో చేస్తానని తెలిపారు. అలాగే మెదక్ పట్టణంలోని మిని ట్యాంక్ బండ్ ల సుందరీకరణ పనులు పూర్తి చేస్తానని ఆయన హామినిచ్చారు. మెదక్ చౌరస్తాల విషయంలో కొంత ఆలస్యం జరిగినా.... ప్రత్యేక నిధులతో చౌరస్తాల అభివృద్ధి తో పాటు వెల్ కం మెదక్ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. పదేండ్ల బిఆర్ఎస్ పాలనలో అభివృద్ధి మెదక్ పట్టణం నోచుకోలేదని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోనే మెదక్ నియోజక వర్గం హైలెట్ గా నిలిచేలాగా ప్రణాళికలు రూపొందించామని తెలిపారు. మెదక్ నుండి తరలిపోయిన అన్ని కార్యాలయాలను ఎన్నికల్లో హామిలో భాగంగా మెదక్ కు రప్పిస్తానని ఆయన అన్నారు.

# బోనకొల్లురుకు బీటి రోడ్డు సాంక్షన్ చేయండి.



మన సాక్షి గొంతుక ప్రతినిధి బచ్చన్నపేట మండలం,

జనగామ జిల్లా బచ్చన్నపేట డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి ని హైదరబాద్ లోని తన నివాసంలో బచ్చన్నపేట మండలం బొనకొల్లూరు గ్రామ ప్రజలు కలిసి బి టీ రోడ్ సాంక్షన్ చేయాలి అని వినతి పత్రం అందించారు, అనంతరం కొమ్మూరి ప్రతాప్ రెడ్డి మాట్లాడుతూ, బోనకొల్లోరుకు బి టీ రోడ్ సాంక్షన్ చెపిస్త అని హామీ ఇచ్చారు, బొనకొల్లురు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలియజేశారు .ఈ కార్యక్రమంలో బచ్చన్నపేట మండల ప్రెసిడెంట్ నూకల బాల్ రెడ్డి , చేర్యాల మార్కెట్ కమిటీ చైర్మన్ నల్లనాగుల శ్వేత వెంకట చారి , బోనకొల్లూరు గ్రామ శాఖ అధ్యక్షుడు ,బోదాసు స్వామి బద్ది పడిగా బల్ రెడ్డి చేర్యాల పెద్ద నర్సిములు దయ్యాల కొండయ్య సోప్పరి రాజు చిక్కుడు మల్లేశం చిక్కుడు క్రిష్ణ చిక్కుడు స్వామి బియ్య యాదగిరి కార్యకర్తలు , తదితరులు పాల్గొన్నారు.

